037

**013/DM/24**

| Register Number | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|

# DEPARTMENTAL EXAMINATIONS

## TRANSLATION TEST — SECOND PAPER — TRANSLATION OF NEWS PAPER REPORT IN TELUGU TO ENGLISH

(Without Books)

Maximum Time : 2.30 hours                                                                 Maximum Marks : 100

**Answer ALL the questions.**                                                 **(5 × 20 = 100)**

**Translate into English.**

1. సామాన్యభాషావినియోగం

నిత్యవ్యవహారంలో ప్రాథమిక పదజాలం తగ్గిపోతూ ఉంటుంది. దీనికి ప్రధానం కారణం భిన్నజాతుల సహజీవనం. సాధారణంగా ఆధిపత్యం చెలాయించే శక్తియుక్తులు ఉన్న జాతులు జీవనసరళి వెనుకబడిన జాతులపై ప్రభావం చూపిస్తుంటుంది. వెనుకబడ్డ జాతులే ఆధిపత్యజాతులను అనుసరిస్తాయి. ఇందులో భాగంగానే సంస్కృతి సంప్రదాయాలతో పాటుగా భాష కూడా అధిక ప్రభావానికి లోనవుతుంది. తెలుగుభాషను మొదట సంస్కృతం, ఆ తర్వాత అరబిక్, ఇప్పుడు ఆంగ్లం ప్రభావితం చేస్తున్నాయి. విద్యా వ్యాపారాది రంగాలన్నీ ప్రపంచీకరణ ప్రభావానికి లోనవుతున్నప్పుడు ప్రపంచం కూడా ఏక భాషా ప్రపంచం కావాలనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. కానీ మన జీవితానికి, సంస్కృతికి దగ్గరగా లేని భాషలో ఏ వ్యవహారమూ సమర్థవంతమూ పుష్టిమంతమూ కాదు. భిన్న సంస్కృతులను, భాషలను కబళించి ఒకే సంస్కృతి. ఒకే భాష మిగిలి పోవడం నిజమయిన ఏకత్వం కాదు. భిన్న భాషలను సంస్కృతులను కాపాడుకోవలసిన అవసరం ఎంతో ఉంది. ఇక మరొకవైపు అన్యభాషా పదాలు ఎన్ని ఎక్కువగా చేరితే భాషకు అంత శబ్దసంపద పెరుగుతుందనే అభిప్రాయం భాషాశాస్త్రవేత్తలలో ఉండేది. కానీ రాను రాను అది తప్పనే అభిప్రాయానికి రావలసివస్తోంది. ఎందుకంటే తెలుగు భాషలోనికి అన్యదేశ్యాలు ఎన్ని వచ్చినా నష్టంలేదు, సరికదా భాషకు అది పుష్టినిస్తుంది. అయితే నేడు ఆంగ్ల భాష వల్ల తెలుగులోని క్రియాప్రయోగాలు, వాక్యప్రయోగాలు దెబ్బతింటున్నాయి. ఈ రకమయిన నష్టం అంతకుముందు సంస్కృతం వల్లగానీ, అరబిక్ వల్లగానీ తెలుగుభాషకి ఎదురుకాలేదు. సంస్కృతి,

[Turn over

అలవాట్లు, ఆంగ్లవిద్య మొదలయిన పరిణామాలవల్ల తెలుగుపదజాలం కూడా నిత్య వ్యవహారం కూడా దీనికి అపవాదం కాదు. శాస్త్రసాంకేతిక రంగాలకు సంబంధించిన పదాల విషయంలో మూల భాషా పదాలను వాడడం సహజంగానే జరుగుతుంది. వీటికి కూడా తెలుగు పదాలను తయారుచేసుకోవచ్చు. సామాన్య వ్యవహారంలో అన్య భాషా పదాలను వాడవలసి వచ్చినప్పుడు తెలుగులో ఉన్న పదాలనే ఆయా అర్థాలకు సంబంధించిన వాటిని వ్యాప్తి చేయవచ్చు. లేకపోతే కొత్త పదాలను సృష్టించవచ్చు. అయితే తెలుగు ఈ రెండింటికి విరుద్ధంగా జరిగింది. కొత్తగా పరిచయమయిన వాటికి కొత్త పదాలను సృష్టించకపోగా తెలుగులో ఉన్న పదాలకు బదులుగా కూడా ఆంగ్ల పదాలనే వాడుతున్నారు. తెలుగులో మాట్లాడడాన్ని తక్కువగా భావించడం, పరిభాషను తయారుచేసుకోలేకపోవడం దీనికి కారణాలు.

**2.** సముద్రంలో వన సంపద

ప్రపంచ సముద్రంలో 20,000 నీటి జాతి మొక్కలు ఉన్నాయి. మన సముద్ర జిల్లాల్లో 434 జాతుల మొక్కలు లభ్యమవుతూ ఉన్నాయి. ఇందులో బ్రౌన్ రంగు జాతులు 194, ఆకుపచ్చ రంగు జాతులు 215, ఎరుపు రంగు జాతులు కొన్ని ఉన్నాయి. మన దేశ తీరప్రాంతాలలో బ్రౌను రంగు మొక్కలు 63 శాతం, ఆకుపచ్చ రంగు మొక్కలు 68 శాతం ప్రకృతి సిద్ధంగా పెరుగుతున్నాయి. పరిశ్రమలలో వీటి ఉపయోగాలు పెరగటంతో వీటిని వ్యవసాయ సరళిలో పెంచవలసిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ సముద్ర మొక్కలు ముఖ్యంగా ఆహార పదార్థాలు నిల్వ చేసేందుకు, డైరీ పరిశ్రమ, కాస్మొటిక్, మందుల పరిశ్రమ, టూత్‌పేస్టుల పరిశ్రమ, లిక్కరు పరిశ్రమ, బట్టల రంగుల పరిశ్రమ, శానిటరీ నాప్‌కిన్స్ తయారీలో, బేకరీ పదార్థాలకు, ఐస్‌క్రీమ్ పరిశ్రమలలో, చెట్లకు వచ్చే చీడపురుగుల నివారణకు బయోఫెర్టిలైజర్స్‌గానూ, సిరప్ పరిశ్రమ టెక్నాలజీ పెరిగినకొలదీ ఈ సముద్ర మొక్కల ఆవశ్యకత పెరుగుతూ ఉంది. మన భారతదేశానికి 800 కి.మీ. పైన తీరప్రాంతం ఉంది. మన దేశంలో సముద్ర జాతి మొక్కలు గుజరాత్ తీరంలో 202 జాతులు, మహారాష్ట్రలో 152 జాతులు, గోవాలో 75 జాతులు, కర్ణాటకలో 39 జాతులు, కేరళలో 20 జాతులు, లక్షద్వీపాలలో 89 జాతులు, తమిళనాడులో 302 జాతులు, ఆంధ్రప్రదేశ్‌లో 75 జాతులు, ఒరిస్సాలో 1 జాతి, పశ్చిమబెంగాల్‌లో 6 జాతులు ఉన్నాయి. ప్రస్తుతం మన తీరప్రాంతాలలో 8,70,000 టన్నుల వరకు పెంపొందించు కోవచ్చు. మన దేశంలో పెరిగే మొక్కలు కాకుండా, విదేశాల నుంచి అధిక లాభం చేకూర్చే మన వాతావరణానికి హాని కలిగించని నీటి మొక్కలను దిగుమతి చేసుకోవచ్చు. మన సముద్ర వాతావరణంలో ఇమడగలిగిన నీటి మొక్క 'కప్పాఫైకస్' ఇది ఒక నీటి వండర్ మొక్క. ఇది వ్యవసాయానికి అనువైన మొక్క దీనిని తీరప్రాంత రొయ్యల చెరువులలో కూడా పెంచవచ్చు. ఆక్సిజన్ సమస్య, రొయ్యలకు చీడపట్టు సమస్య రాకుండా, రొయ్యల పెరుగుదలకు సహాయపడుతుంది.

3. మకర సంక్రాంతి

సాధారణంగా ఒక జాతి జాతీయతకు పండుగలు ప్రతీకలు. అందుకే ఏ పండుగ – పబ్బం లేని దేశం కాని, రాష్ట్రం కాని, జాతి కాని, మతం కాని లేదు అంటే అతిశయోక్తి కాదు. ప్రాచీన కాలంలో మన పండుగల స్వరూపం ఎలా ఉండేదో తెలియదు. కానీ పండువు – పండుగు – పండుగ అనే పదానిక వ్యుత్పత్తిని ఆలోచించినపుడు పండు+అగు+ఫలించు+ పరిపూర్ణమగు అను అర్థం తోస్తుంది. పండుగ అంటే కోరికలు ఫలించినవేళ, శుభవేళ, ఉత్సవ వేళ అని మనం గ్రహించవచ్చును. ఒకానొక కాలంలో ఆయా సంఘజీవులకు విజయం చేకూరినపుడు, భయ కారణాలు సమసినవుడు ప్రగతి పథం కనిపించినపుడు పరవశించి ఆనందంతో గంతులు వేస్తూ పండుగను జరుపుకుంటారు. పండుగలు మనోవికాసానికి, విజ్ఞానికి పరమార్థికచింతనకు దోహదకారకాలైన ఈ పండుగలు జాతి సాంప్రదాయ తంతువు చెడకుండా భద్రంగా కాపాడుతూ తరాల వెంట తరాలకు ఒక వారసత్వంవలె అందిస్తున్నాయి. కొన్ని పండుగలు నదులవలె ప్రవహిస్తూ మన జాతీయతకూ, సాంస్కృతిక వికాసానికి నిలువుటద్దాలై స్థిరపడ్డాయి. ఇలా 'పండుగల' అంటేనే భారతీయులలో కొంగొత్త ఉత్సాహం, మగువల రంగవల్లుల కోలాహలం, ప్రాతః కాలాన గృహప్రాంగణాల్లో కమనీయ దృశ్యతోరణంగా భాసిస్తోంది. బంధుమిత్రగణంతో కొత్త సంవత్సరంలో జరుపుకొనే పండుగ. ప్రతి ఇంటిలోనూ ఆనందపు పరవళ్ళు తొక్కిస్తుంది. ఇంటికొచ్చే పాడిపంటలు, గొబ్బెమ్మలు, గంగిగోవుల ఆరాధనలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దులు, బుడబుక్కలోళ్ళ ఢమరుక నాదాలు, సంక్రాంతి ఆనందకర వేడుకలు. ఈ నాటికీ నిజమైన జానపదుల పండుగ పల్లెల్లోనే కనబడుతుంది. భోగి, సంక్రాంతి ఆనందకర వేడుకలు. ఈ నాటికీ నిజమైన జానపదుల పండుగ పల్లెల్లోనే కనబడుతుంది. భోగి, సంక్రాంతి, కనుము ఈ మూడు రోజుల్లో చేసే సందడి అంతా ఇంతా కాదు. ప్రాచీన సంస్కృతికి సంప్రదాయాలకు ఈ మూడు దినములు ప్రతీకలే. ఇలా తెలుగువారు జరుపుకునే పండుగలలో ముఖ్యమైనది మకర సంక్రాంతి.

4. ఆదివాసీలు

భారతదేశం భిన్న జాతుల, భిన్న మతాల, భిన్న సంస్కృతుల సమాహారం. దేశంలో అనేక కులాలతో పాటు వివిధ గిరిజన తెగల వాళ్లు, ఆదివాసీలు కూడా నివసిస్తున్నారు. అందులోనూ భారత ఉపఖండం అనేక గిరిజన సముదాయాలకు నిలయం. ఈ ఆదివాసీలు లేక గిరిజన తెగులు తమదైన ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయం, సామాజిక విలువలను కలిగి ఉంటారు. శిష్ట సామాజిక దూరంగా ఉంటూ తమదైన సంస్కృతీ సంప్రదాయాన్ని పూర్వం నుండి కాపాడుకుంటూ, ఆధునిక పోకడలకు లోనుకాకుండా, తీరని నష్టం వాటిల్లకుండా, ఎలాంటి కల్లాకపటాలు, చాటుమాటులు లేకుండా ప్రకృతికి మిక్కిలి దగ్గరగా ఉంటూ నివసిస్తున్న వాళ్లు ఆదివాసీలు.

భారతదేశంలో అనేక రకాల షెడ్యూల్డు తెగులున్నాయి. ఆఫ్రికా తర్వాత మనదేశంలో ఆటవిక జనాభా ఒక స్థాయిలో ఉన్నారు. దాదాపు 50 కంటే ఎక్కువ తెగలు కొండ ప్రాంతాలు, అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఈ తెగులు ముఖ్యంగా నీగ్రిటోస్, మంగోనాయిడ్, ప్రోటో ఆస్ట్రలాయిడ్ సంతతికి సంబంధించిన వారు. ఈ తెగలలో ముఖ్యంగా బడగాస్,

బిల్లుల, చక్మాలు, చెంచులు, గారోస్, గజ్జర్లు, ఖాసీలు, ఖోండులు, గోండులు, కుకి, లుషాయి, ముండా, తోడాలు మొదలైనవి వున్నాయి. భారతదేశంలో 80 శాతం మంది షెడ్యూల్డు తెగల జనాభా మధ్యప్రదేశ్, ఒరిస్సా, బీహార్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్‌లలో ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 10,42,81,034 మంది, ఆంధ్రప్రదేశ్‌లో 59,18,073 మంది షెడ్యూల్డు తెగల జనాభా ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం షెడ్యూల్డు తెగల జనాభా వృద్ధిరేటులో రాయలసీమ 22.20 శాతంతో మొదటి స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్డు తెగలైన ఎరుకల, లంబాడి, బుడబుక్కల, హరిదాసులు, కోయలు, యానాది, గోండులు మొదలైన ఆదిమ జాతుల్లో చెంచులు కూడా ఒక తెగ. 2011 జనగణన ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 59,18,073 మంది ఆదివాసీలున్నారు. చెంచులు ప్రధానంగా కర్నూలు, మహబూబ్‌నగర్, నల్గొండ, ప్రకాశం, గుంటూరు, తూర్పు, గోదావరి, కరీంనగర్, శ్రీకాకుళం మొదలైన జిల్లాల్లో ఉన్నారు. నల్లమల్ల అడువుల్లోని కొండప్రాంతాలు, గుట్టలే చెంచులకు ప్రస్తుత నివాస స్థలాలు.

5. చిత్రకళ

పురాతన కాలం నుండి వస్తున్న సంప్రదాయం మన అస్తిత్వాన్ని స్థిరపరిచే జాతీయ సంపద. దానిని నిలుబెట్టుకొనే అవసరం మనకెంతో ఉంది. అది మనం దూరం చేసుకోలేని బాధ్యత. ఇతరదేశాల దండయాత్రలకు పూర్వం భారతీయులకు తమదైన శైలి అంటూ ఒకటి చిత్రాలలో, శిల్పాలలో కానవచ్చేది. మొగలాయిల కాలంలో రాజస్థానీ చిత్రకళతో మిళితమైన పారశీక చిత్రకళ ఒక వెలుగు వెలిగింది. ఇంగ్లండు రాజ్యాధికారం కింద మనదేశం పరిపాలించబడినప్పుడు ఐరోపా చిత్రకళలో మూడవ తరగితికి చెందిన చిత్రాలు, వాటి నకల్లు, ఒక వెల్లువగా దేశాన్ని ముంచెత్తివేశాయి. ఎనిమిది వందల సంవత్సరాలుగా భారతీయ చిత్రకళను అపభ్రంశం కాకుండా కాపాడిన వారు జానపదులు. వారి జీవన స్రవంతిలో ప్రాచీన చిత్రకళ యథాతథంగా రక్షణ తీసుకుంది. ఇంటి గోడలను పేడతో అలికి, ఆ తరువాత సున్నం వేసి, ఆపై రంగురంగుల బొమ్మలను కుంచెతో వేసేవారు. ఈ శైలిని స్వీకరించి, దీనిలో అత్యున్నత నైపుణ్యాన్ని సాధించి, ఆధునిక తరానికి అందించినవారు జెమినీ రాయ్. విచిత్రమేమిటంటే జెమినీ రాయ్ విదేశీయమైన వాస్తవ చిత్రకళలో తర్ఫీదు పొందినవాడు. చక్కటి రూప చిత్రకారునిగా పేరు తెచ్చుకున్నవాడు. నలభై సంవత్సరాల వయస్సు ఉండగా 1934 వ సంవత్సరంలో కాళీఘాట్ ఆలయాన్ని దర్శించినప్పుడు అక్కడ ఉన్న కాళీఘాట్ రేఖాచిత్రాలు అతనిలో ఆలోచనలు లోపాయి. ఎంతో విశిష్టమైన భారతీయ చిత్రకళ మనముందుండగా, విదేశీ శైలీ చిత్రాలను అనుకరించటం, వాటికి ప్రాధాన్యం ఇవ్వటం నిరర్థకమైందని తలచారు. తాను విద్యావరంగా నేర్చుకొన్నది పక్కకు పెట్టి జానపదుని చేతుల్లో దోబూచులాడుతోన్న చిత్రకళనభ్యసించి, ఆ శైలిని తన సహజ సృజనతో మరింత ఉన్నతీకరించారు. ఐదు సంవత్సరాల నిరంతర కృషి అనంతర 1938వ సంవత్సరంలో కలకత్తాలో ప్రదర్శన యిచ్చారు. 1940 నాటికే సాటిలేని మేటి జానపద చిత్రకళా రారాజుగా అతని పేరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మారుమ్రోగింది. అక్కడ నుంచి అతను తిరిగి చూసింది లేదు.

---